క్లుప్తంగా

ఆర్థికసాయం



సంగెం : మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బత్తుల రజిత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. బాధిత కుటుంబ దీనస్థితికి స్పందించిన దాతలు గురువారం రూ.12,527లు, 50 కేజీల బియ్యం అందజేశారు. వేల్పుల అఖిల్‌యాదవ్, పండుగ ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

కూలిన పోలీస్ స్టేషన్ ప్రహరీ

నెక్కొండ : నెక్కొండ పోలీస్ స్టేషన్ ప్రహరీ గాలిదుమారంతో కూడిన వర్షానికి గురువారం కూలింది. నెక్కొండలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి తడిసిన పాత సిమెంట్ గోడ మాత్రమే కూలింది. మిగిలిన ప్రహరీ రక్షణగా ఉంది.

ఫంక్షన్‌హాల్‌కు నోటీసు జారీ

దుగ్గొండి : మండలంలోని గిర్నిబావిలో గల కనిష్క ఫంక్షన్‌హాల్ యాజమాన్యానికి గ్రామ పంచాయతీ కార్యదర్శి వైనాల రాజు గురువారం నోటీసులు జారీ చేశారు. కనీస సౌకర్యాలు, పారిశుద్ధ్యం, చెత్తాచెదారం నిర్వహణ సరిగా లేదని, వ్యర్థాలను రోడ్డుపై పడేశారని నోటీసు ఇచ్చారు. 3 రోజుల్లో సమస్య లేకుండా చూడాలని నోటీసులో పేర్కొన్నారు.

'టీటీడీపీ'కి పూర్వ వైభవం



వర్ధన్నపేట : తెలంగాణ తెలుగు దేశం పార్టీకి నియోజకవర్గంలో పూర్వ వైభవం తీసుకు రావడానికి తన వంతు కృషి చేస్తానని టీటీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చాడా మరియా(సురేఖ) అన్నారు. గురువారం ఇల్లందలోని ఎన్‌టీఆర్ విగ్రహానికి, వర్ధన్నపేట పట్టణంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మరియా మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి కావాలంటే టీడీపీ అధికారంలోకి రావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్‌గుప్తా, కటకం కుమారస్వామి, విక్రమ్, కర్నాకర్, అన్వేష్, సుజాత, పూలలక్ష్మి, మేరీ, కనకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన



చెన్నారావుపేట : మండలకేంద్రంలోని సిద్దార్థ గురుకుల విద్యాలయానికి చెందిన కొండపర్తి రిషిక్ నవోదయ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబర్చి సీటు సాధించినట్లు సిద్దార్థ విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన పాఠశాల ఆవరణలో విద్యార్థిని అభినందించారు. హెచ్‌ఎం అండెం కర్ణాకర్‌రెడ్డి, జక్కుల జగదీశ్వర్, మేడి రమేష్‌గౌడ్, కొండపర్తి కృష్ణమోహన్, పొన్నం రమేష్, ఆరె రాజు, శ్రీనివాస్ ఉన్నారు.

శ్రీరామకృష్ణ మోడల్ స్కూల్ విద్యార్థికి..

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారంలో గల శ్రీరామకృష్ణ మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థిని వర్కాల సహస్ర నవోదయ విద్యాలయంలో సీటు సాధించింది. కరస్పాండెంట్ ముత్యంరావు, గ్రామస్తులు, తల్లిదండ్రులు సహస్రను అభినందించారు.

సరస్వతీ విద్యానికేతన్ విద్యార్థికి..



రాయపర్తి : మండలంలోని పెర్కవేడు సరస్వతీ విద్యానికేతన్ పాఠశాలకు చెందిన విద్యార్థి పరీదుల యశ్వంత్ నవోదయ విద్యాలయంలో సీటు సాధించినట్లు పాఠశాల యాజమాన్యం గురువారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని అభినందించినట్లు తెలిపారు. వెలిశోజు శేఖర్, దురిశెట్టి రమేష్ పాల్గొన్నారు.

జయముఖి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థికి..



నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఈఈఈ విభాగం మూడో సంవత్సరం చదువుతున్న పసునూరి రాహుల్ ఐఈఈఈ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ వీక్–2023 క్విజ్ పజ్లర్ పోటీలో పాల్గొని ప్రపంచంలోనే టాప్ 2 పజ్లర్‌గా, దేశంలోనే నెంబర్ వన్‌గా విజేతగా నిలిచారు. గురువారం విద్యార్థి రాహుల్‌ను యాజమాన్యం ప్రశంసపత్రం మెమొంటో, టీషర్ట్‌తో అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ జానకి, శంకర్‌రెడ్డి, ఐఈఈఈ జయముఖి కళాశాల స్టూడెంట్ బ్రాంచ్ కౌన్సిలర్ రజనీకుమార్ విద్యార్థిని సన్మానించారు.

రాయపర్తి: నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



చెన్నారావుపేట: జోజిపేటలో విద్యార్థులు, ఉపాధ్యాయులు



సంగెం: అమరవీరులకు నివాళులర్పిస్తున్న ఎంపీపీ కళావతి



ఖానాపురం: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ, అధికారులు



అమరుల త్యాగాలు మరువలేనివి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో, గ్రామపంచాయతీల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమరుల త్యాగాలు మరవలేనివని పలువురు కొనియాడారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు అమరవీరుల స్తూపం, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, మౌనం పాటించారు. అలాగే ఉద్యమకారులను శాలువాలు, పూలబొకేలతో సన్మానించారు. అనంతరం అమరుల త్యాగనిరతిని పలువురు కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



నల్లబెల్లి: తెలంగాణ ఉద్యమకారులను సన్మానిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



వర్ధన్నపేట: అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది



నర్సంపేట రూరల్: గురిజాలలో నివాళులర్పిస్తున్న సర్పంచ్ మమత తదితరులు



వర్ధన్నపేట: కొవ్వొత్తులతో అధ్యాపకులు..



నల్లబెల్లి: నివాళులర్పిస్తున్న ఎంపీపీ సునీత



గీసుకొండ: ఎంపీడీఓ కార్యాలయంలో..



గీసుకొండ: మరియపురంలో..



వర్ధన్నపేట: ఎంపీడీఓ కార్యాలయంలో..



దుగ్గొండి: పూలే గురుకుల విద్యాలయంలో..



నెక్కొండ : అలంకానిపేటలో సర్పంచ్, స్థానికులు



నర్సంపేట రూరల్: రామవరంలో సర్పంచ్ రవి



పర్వతగిరి: ఎంపీపీ కమల, అధికారులు



రాయపర్తి: ఉద్యమకారులకు సన్మానం..

మోదీ పాలనలో దేశం ప్రగతిబాట



నర్సంపేట: ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు



పర్వతగిరిలో..

నర్సంపేట : ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనలో దేశం అభివృద్ధి చెందిందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు నర్సంపేటలో పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్ ఆధ్వర్యంలో గురువారం మోదీ అభివృద్ధి పథకాలపై ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా 90909 02024నంబర్‌కు మిస్డ్‌కాల్ ఇచ్చి ప్రధానమంత్రికి మద్దతు తెలపాలని కోరారు. కొంపెల్లి రాజు, గూడూరు సందీప్, నూనె రంజిత్, గుంటి వీరప్రకాశ్, పృథ్వీరాజ్, పంజాల రాము, కోమాండ్ల సప్తగిరి, ఆకాష్, గణేష్, విజయరాణి, విక్రమ్, చీర కృష్ణ, రవీంద్రచారి ఉన్నారు.

మొగిలిచర్లలో..

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలిచర్లలో బీజేపీ నాయకులు గురువారం ప్రధాని మోదీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, సాధించిన విజయాలను మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమం పేరిట ఇంటింటి ప్రచారం చేశారు. జిల్లా, మండల ,డివిజన్ నాయకులు రాదారపు శివకుమార్, ఆడెపు రమేశ్, కామగోని రఘుపతి, బిల్ల రమేశ్, కూనమల్ల రవి, లెంకలపెల్లి స్వామి, కృష్ణస్వామి, రాజు పాల్గొన్నారు.

ఇంటింటికి మోదీ విజయాలు

కేంద్రంలో ప్రధాని మోదీ అమలు చేసిన కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను గడప గడపకు బీజేపీ కార్యకర్తలు తీసుకు వెళ్లాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గట్టికొప్పుల రాంబాబు పిలుపునిచ్చారు. గురువారం గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారంలో మహా సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటికి తిరిగి కరపత్రాల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ డివిజన్ అధ్యక్షులు గోదాసి అశ్విని, కంది క్రాంతి కుమార్, బండారి కళ్యాణి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

నెక్కొండలో 'ఇంటింటికి బీజేపీ'

నెక్కొండ : బీజేపీ తొమ్మిదేళ్ల పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిపై ఆ పార్టీ నాయకులు గురువారం 'ఇంటింటికి బీజేపీ' కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా కరపత్రాలు ఇవ్వడంతోపాటు స్టిక్కర్లు అతికించారు. కార్యక్రమంలో బీజేపీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు అంబాల రాంగోపాల్, సొంటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు కక్కెర్ల అనిల్‌గౌడ్, నాయకులు శ్రీరంగం శ్రీనివాస్, రాపాక సందీప్, దేవనబోయిన విజేందర్, గుగులోత్ మైబు, నరేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల పంపిణీ

పర్వతగిరి : మండలంలోని చింతనెక్కొండలో గురువారం జనసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ ప్రధాని మోదీ చేసిన తొమ్మిదేళ్ల అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. కుడికాల శ్రీధర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గీసుకొండ: ధర్మారంలో..



నెక్కొండలో..

రేషన్‌షాపుల్లో ప్లాస్టిక్ బియ్యం!



గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలిచర్లలోని రేషన్ షాపుల్లో ప్లాస్టిక్ బియ్యం వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. గురువారం డీలర్లు బియ్యం పంపిణీ చేయగా ఇంటికి వెళ్లి చెరిగి చూసుకుంటే కొన్ని బియ్యం గింజలు ప్లాస్టిక్‌వి వచ్చాయని అంటున్నారు. గ్రామంలో మొత్తం నాలుగు రేషన్ షాపులు ఉన్నాయి. తమకు పౌరసరఫరాల శాఖ నుంచి బియ్యం బస్తాలు రాగా కార్డుదారులకు పంపిణీ చేశామని, వాటిలో ప్లాస్టిక్ బియ్యం ఉన్నాయో లేదో తమకు తెలియదని డీలర్లు చెబుతున్నారు. అయితే తమకు ఇచ్చిన రేషన్‌లో కొన్ని ప్లాస్టిక్ బియ్యం వచ్చాయని పలువురు కార్డుదారులు తెలిపారు. అధికారులు పరిశీలించి నిర్ధారించాల్సిన అవసరం ఉంది.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



ఎమ్మెల్యే పెద్దికి వినతిపత్రం అందజేస్తున్న రెడ్డి సంఘం నాయకులు

నర్సంపేట : రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘం ఐక్య కార్యాచరణ కమిటీ అధ్యక్షుడు గోపు జైపాల్‌రెడ్డి కోరారు. ఈ మేరకు నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018సంవత్సరంలో ఎన్నికల మేనిఫెస్టోలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించి నాలుగున్న సంవత్సరాలు గడిచినా పేద రెడ్ల కోసం చట్టబద్ధతతో కూడిన రెడ్డి కార్పొరేషన్ ప్రకటించలేదన్నారు. ముఖ్యమంత్రితో మాట్లాడి రెడ్డి కార్పొరేషన్ ప్రకటించి రూ.5వేల కోట్ల నిధులు కేటాయించేలా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మర్రి యాదవరెడ్డి, కిషన్‌రెడ్డి, రావుల నర్సింహారెడ్డి, రెంటాల కేశవరెడ్డి, కంది గోపాల్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

దుగ్గొండి : మండలంలోని బిక్కాజిపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ కాట్ల కోమల గురువారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా రూ.10లక్షలు మంజూరయ్యాయన్నారు. సర్పంచ్ సింగనబోయిన భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ బండి జగన్, రైతుబంధు జిల్లా డైరెక్టర్ కాట్ల భద్రయ్య, సింగనబోయిన లింగయ్య, రాజు పాల్గొన్నారు.

ఉత్సవాల పేరుతో ప్రజాధనం వృథా



నెక్కొండ: సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



వర్ధన్నపేట: సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం చేస్తున్న నాయకులు

నర్సంపేట : తెలంగాణ ఏర్పడిన తొమ్మిదేళ్లకే బీఆర్ఎస్ పార్టీ తన రాజకీయ లబ్ధికోసం దశాబ్ది ఉత్సవాలంటూ ఆర్భాటంగా పలు కార్యక్రమాలు చేపట్టిందని టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ అన్నారు. ఈ మేరకు నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి వరంగల్ రోడ్డులోని అమరవీరుల స్తూపం వరకు గురువారం ర్యాలీగా వెళ్లి బీఆర్ఎస్ పార్టీ చేసిన మోసాలకు నిరసనగా సీఎం కేసీఆర్ పది తలలతో ఉన్న దిష్టిబొమ్మ దహనం చేశారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకుని దిష్టిబొమ్మ దహన యత్నాన్ని అడ్డుకోగా కాంగ్రెస్ నాయకులు, పోలీసుల మధ్య తోపులాట జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, ములుకల సాంబయ్య, రవికుమార్, పంబి వంశీకృష్ణ, వేముల సారంగంగౌడ్, తుమ్మలపల్లి సందీప్, చిప్ప నాగ, నాంపెల్లి వెంకటేష్‌గౌడ్, మోటం రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో..

వర్ధన్నపేట : తెలంగాణ ఏర్పడిన తొమ్మిదేళ్లకే బీఆర్ఎస్ ఎన్నికల లబ్ధికోసం దశాబ్ది ఉత్సవాల పేరుతో కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ నమిండ్ల శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్ వద్ద గురువారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దహనం చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి మండల రెవెన్యూ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఎద్దు సత్యనారాయణ, నరుకుడు వెంకటయ్య, జాటోత్ శ్రీనివాస్, సమ్మెట మహేష్‌గౌడ్, పోరెడ్డి మహేందర్‌రెడ్డి, అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, పోశాల వెంకన్న గౌడ్, సమ్మెట సుధీర్ గౌడ్, చిదరాల కుమారస్వామి, పిన్నింటి అనిల్ రావు, జక్కి శ్రీకాంత్, కొండేటి బాలకృష్ణ, గుజ్జ రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నమిండ్ల వర్సెస్ సిరిసిల్ల

వర్ధన్నపేట పట్టణంలో గురువారం నిర్వహించిన దశాబ్ది దగా ఉత్సవాల పేరుతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ నమిండ్ల శ్రీనివాస్, వరంగల్ మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య మధ్య వర్గ విభేదాలు బయట పడ్డాయి. గురువారం నిర్వహించిన కార్యక్రమానికి ఆలస్యంగా వచ్చిన సిరిసిల్ల రాజయ్య ర్యాలీగా వస్తుండగా నమిండ్ల వర్గం అడ్డుకుంది. అయినా ఆయన నేరుగా నమిండ్ల ప్రచార రథంపైకి ఎక్కారు. రాజయ్య మాట్లాడేందుకు ప్రయత్నించినా ఆయనకు అవకాశం ఇవ్వలేదు. పాదయాత్రలో మండల రెవెన్యూ కార్యాలయం వరకు వెళ్లి వినతి పత్రం ఇచ్చేంత వరకు ఉన్నారు.



నర్సంపేట: అమరవీరుల స్తూపం వద్ద నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

నెక్కొండ : ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సీఎం కేసీఆర్ నెరవేర్చలేదని, రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఎన్నికల ప్రచార అస్త్రాలుగా సాగాయని డోర్నకల్ నియోజన వర్గ కోఆర్డినేటర్, పీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు గురువారం అంబేడ్కర్ సెంటర్‌లో పది తలల సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దహనం చేశారు. కార్యక్రమంలో బక్కి అశోక్, రాచకొండ రఘు, పెండ్యాల హరిప్రసాద్, గైలక్ష్మణ్, జాటోత్ బిచ్చునాయక్, మహిపాల్‌రెడ్డి, సింగం ప్రశాంత్, నాయకులు పాల్గొన్నారు.

బీరువా బహూకరణ



బీరువా అందజేస్తున్న దాత రవికుమార్

చెన్నారావుపేట : మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కాసుల రవికుమార్ గురువారం బీరువా బహూకరించారు. ఈ సందర్భంగా ఎస్‌ఓ జ్యోతి మాట్లాడుతూ.. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తన కుమార్తె సాహితి సిరి పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకొని గ్రంథాలయ పుస్తకాలు భద్రపరుచుటకు బీరువాను ఇవ్వడం సంతోషకరమన్నారు. వారికి కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



అంత్యక్రియల్లో పాల్గొన్న కొండేటి శ్రీధర్, సోమయ్య

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి గ్రామానికి చెందిన విద్యుత్ శాఖలో తాత్కాలిక ఉద్యోగి కొంకటి నగేష్ రోడ్డు ప్రమాదంలో గాయాలు కాగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందాడు. కాగా గురువారం నగేష్ మృతదేహంపై ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ. 25వేల ఆర్థిక సాయం అందించారు. సర్పంచ్ మండల రవీందర్, ఎంపీటీసీ భూక్యా వీరన్న, ఉపసర్పంచ్ జమాండ్ల చంద్రమౌళి, వార్డు సభ్యులు బొడిగె వినయ్, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాయపర్తి : మండలంలోని వేంకటేశ్వరపల్లి పరిధి శ్రీరాంనగర్‌తండాలో నిర్వహించిన స్వాతంత్య్ర సమరయోధుడు సింగ్యానాయక్ అంత్యక్రియల్లో గురువారం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్యగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు భూక్య భిక్షంనాయక్, విజయ్‌కుమార్‌ను పరామర్శించారు. వడ్లకొండ రవి, ఎనగందుల శ్రావణ్‌కుమార్, రాపాక ప్రశాంత్, గణేష్ ఉన్నారు.

'అమరుల ఆత్మ ఘోషిస్తుంది'



కళ్లకు గంతలతో నిరసన తెలుపుతున్న రతన్‌కుమార్

నర్సంపేట : అమరత్వంతో సిద్ధించిన ప్రత్యేక రాష్ట్రం కేసీఆర్ పాలనలో బందీ అయిందని, రాష్ట్ర ప్రభుత్వం అమరుల ఆశయం కోసం కాకుండా అధికార దాహం కోసం నివాళులర్పిస్తోందని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం విషం తాగిబతికి ఉన్న వీరుడు దండెం రతన్‌కుమార్ అని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమరుల ఆశయాలకు గంతలు కట్టిందని గురువారం రతన్‌కుమార్ కళ్లకు గంతలు కట్టుకొని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. నివాళులర్పిస్తున్న ఉద్యమకారుడిని పోలీసులు అరెస్టు చేయడాన్ని సాంబయ్యగౌడ్ ఖండించారు.